# ఆడతోడు

## సింగరాజు రామచంద్రమూర్తి

"నాకిక్కడ బొత్తిగా తోచడంలేదు" అంది జయలక్ష్మి.

"నాలాంటి పెద్ద బఫూన్ ఇంట్లో వుండగా ఆమాట నీనోట రావడం పెద్ద ఇన్సల్ట్!"

ఫకాలున నవ్వింది జయలక్ష్మి.

"మీరు బఫూనేమిటి?"

"నువ్వేగా నాకు పేరు పెట్టించింది. కాలేజీలో- బఫూనులాగా ఆ రంగు చొక్కాలేమిటని"

జయలక్ష్మి సిగ్గుతో తలవంచుకుంది. నిజంగానే కాలేజీలో చేరిన కొత్తల్లో ఆయన్ని చూడగానే నవ్వొచ్చింది. తనకి రంగురంగుల చొక్కా వేసుకుని తిరుగుతుంటే."

"జూనియర్లుగా ఉన్న ఆడపిల్లల మాటలను మన్నింపుము" అన్న సూత్రం ఎరుగున్న వాడిని కావడాన వెంటనే ఆ చొక్కాలు మానేశాను"

"ఏమా సూత్రం. ఏమా వివరం?"

"మన క్లాసు మేట్సుని చేసుకుందామంటే సుమారుగా మన వయస్సు వాళ్ళే అయుంటారు కదా? అటువంటి పెళ్ళి చేసుకుంటామంటే వరహీనమని పెద్దలు దొక్క చింపుతారు కదా? కనుక మగాడి చూపు ఎప్పుడూ జూనియర్ల మీద ఉండాలి. వాళ్ళమాట చెవిన వేసుకోవాలి. ఈ నగ్నసత్యం తెలిసిన వాడిని కనక నీమాట అక్షరాలా పాటించి ధన్యుడనయ్యాను."

"ఏమిటో అనుకున్నాను - అసాధ్యులు సుమండీ!"

"థాంక్స్"

"ఇంతకీ నా ప్రశ్నకి సమాధానం చెప్పలేదు మీరు."

"వెయ్యి మరి"

"ఇందాకనే వేశాను. నాకేం తోచడం లేదిక్కడ అని చెప్పలా?"

"అది ప్రశ్న కాదమ్మడూ. అందుకే ఈ కాలేజీలంటే నాకు చెడ్డ చిరాకు. చూడు. ఎంతసేపు వాళ్ళే ప్రశ్నలు వేయడంవలన మనలో కళ నశించిపోయి నీలాంటి బ్రిలియంట్ గరల్స్‌కి కూడా ఏది ప్రశ్నో ఏదికాదో తెలియని స్థితిలో ఉంది..."

"సోది"

"కరెక్ట్. సోది చెప్పి..."

"వాళ్ళు కాదు. మీరు చెబుతున్నది" దెబ్బ తిని పోయాడు కృష్ణమూర్తి.

మూతి ముడుచుకొని కూర్చున్న భర్తని చూస్తే జాలి వేసింది జయలక్ష్మికి.

"అంతా పసిపిల్లాడితంతు "అనుకుని" మరినే చెప్పినది పటించుకోకుండా ఊరికే మాట్లాడతారాయె... నాకీ ఇంట్లో తోచడం లేదండీ" అంది గోముగా. కరిగాడు కృష్ణమూర్తి.

"ఎందుకని?"

"మాట్లాడేందుకు ఎవరయినా లేకపోతే ఎలాగండి? లంకంత ఇల్లాయె. బిక్కు బిక్కుమంటూ."

"నే లేనూ?"

"మీరు పొలం అంటూ వెడతారాయె;"

"అమ్మ లేదూ?"

"సరే. "వత్తులు చేయుట. వ్రతమున కుద్దీపన చేయకపోయిన కలుగు నష్టములు" చెప్పించుకోవాలి అత్తయ్యతో ఆ పని ఈ వరకే చాలా సార్లయింది."

"నాన్నగారు లేరూ?

"ఖర్మ. నె నెప్పుడయినా మామయ్యగారితో మాట్లాడతానా?"

"తప్పు అమ్మడూ. అలా పెద్దవాళ్ళతో పోట్లాడకూడదు ఇంతకీ ఎందుకు పోయాయట మీ కిద్దరికీ మాటలు?"

"సిగులేకపోతే సరి..."

"ఎవరికి. నాన్నగారికే?

"హవ్వ. అత్తయ్య వింటే చెప్పుచ్చుకుంటారు... "ఆయనకి లేదు"

"మరెవరికి?"

నవ్వుతూ "మీకే" అంది.

"అమోయ్" పెద్దగా అరిచాడు.

గభాలున నోరు మూసింది జయలక్ష్మి.

"అవునే. నన్నంటే ఏంపుచ్చుకుంటుందో కనుక్కొందామని పిలిచాను"

"మీతో చెప్పుకునేకన్న ఏగోడకో చెప్పడం మంచిది" అంటూ లేవబోయింది విజయలక్ష్మి.

పమిటచెంగు అంది పుచ్చుకొని ఒక్కలాగు లాగాడు కృష్ణమూర్తి. "ఇప్పుడు చెప్పు. సర్వశక్తులూ కేంద్రీకరించబడ్డాయి. చెప్పినది చెప్పినట్టు చేయడమే"

"నాకు తోచడంలేదిక్కడ. నా ఈడు ఆడతోడు కావాలి. ఇంట్లో సగంపైగా ఖాళీగావుంది కాబట్టి ఎవరినయినా ఒక వాటాలో ఊరికే ఉంచితే బావుంటుంది."

"ఉదాహరణకి?"

"సూర్యకుమారి మన ఊరి బడిలో పని స్తున్న మాష్టరుగారు"

"మంచిదేనా?

"మనకి తిరగేస్తే బంధువుకూడా అవచ్చు. మంచిది."

"అయినా అదేం ప్రశ్నలే. నీకు స్నేహితురాలవడమే ఆ అమ్మాయికి పెద్ద క్వాలిఫికేషను...అయితే ఇదే అరుగుచుంటిని నీ అప్లికేషను పుచ్చుకుని పెద్దాఫీసుకి."

"వీల్లేదు" అంది సదరు పెద్దాఫీసు పెద్దక్కులలో ఒకరు వినడమే ఆలస్యంగా.

"అదికాదమ్మా. పాపం ఆ పిల్ల ఆ ఇంట్లో ఇబ్బంది పడుతోందిట. నీలాంటి పెద్దవారి నీడన ఉంటే ధైర్యం అవటాని..."

"అవునురా అబ్బీ ఆ అమ్మాయికి ధైర్యం కలిగించే ధైర్యం మనకుండద్దూ?"

"అంటే?"

"నువ్వు బసీలోనే ఎక్కువగా గడిపిన ప్రబుద్ధుడివి అవడం వలన పల్లెటూరి సంగతి తెలియదురా నాయనా నీకు. పల్లెటూళ్ళో పెళ్ళికాని ఆడపిల్ల ఉందంటే ఒకమాటా పలుకు రాకుండా దాన్ని కాపాడడం కష్టం. అందునా ఆ పిల్ల ఈ ఊరిది కానప్పుడు. అంతకు మించి ఉద్యోగస్తురాలు కూడా అయినప్పుడు అందరికీ ఎంత తెలికో తెలుసా? ఆ అమ్మాయి ఇప్పుడుంటున్న ఇంటిది-మన-నరసమ్మ చెబుతుంటుంది. "ఒక్క వరసన ఆవస్థయిపోతోందనుకో చదినా. పిల్ల మాత్రం పాపం మంచిది. కాని ఈ తుంటరి వెధవలతో నా ప్రాణం పోతోంది" అని. మనకి తోడుగా ఉండడం పోయి ఆ అమ్మాయికి కంటికి రెప్పలాగ కావాలి మనం"

"అది తోచడం లేదంటోంది. ఈ అమ్మాయయితే దానికి తోడుగా ఉంటుందని..."

"రేపటి నుంచి నువ్వు మా అమ్మ దగ్గర భాగవతం చదవాలిట అమ్మ నీకు అర్థం చెబుతుందిట."

"నా మొఖంలా ఉంది మీ రాయబారం. నాకు తోడు కోసం అని కూడా చెప్పారా?"

"చెప్పద్దుటే మరి! కోడలు పిల్ల అంటే ఆపేక్ష కదాని చివరికి నీ పేరు కూడా చెప్పాను"

"రామ రామ"

"పోనీ మగడయితే ఇటువంటి అభ్యంతరం ఉండదు కదా అని అదీ చెప్పాను మన ఊళ్ళో పశువుల డాక్టరుగా వచ్చిన బసవరాజుని పెడదాం పోనీ అని."

"ఆయనెందుకుట-మీకు చదరంగానికి తోడా?"

"అమ్మకూడా అదే అంది. కాకపోతే "పేకాటకా" అనడిగి పెళ్ళిగాని మగాడు ఇంట్లో ఉండడానికి వల్లకాదంది... ఏదో సందడిగా ఉంటాడనుకుంటే."

ఫకాలున నవ్వేసింది జయలక్ష్మి

"నేను ఆడతోడు అడుగుతే... ఏపనికి



వెళ్ళినా ఇంతేకదా యువరాజుగారూ, అయినా ఎందు కిప్పటినుంచీ తమకీ యౌవరాజ్య పట్టాభిషేకం? పెద్దవాళ్ళని ఏలనీయండి. తమరు కొన్నాళ్ళు ఉద్యోగం చేయరాదూ?"

"ఇంత గౌరవ ప్రదమయిన వృత్తి లేదు."

"అని అన్నారు అత్తయ్య. మీ రసలు ఉద్యోగం చేస్తారనుకున్నానుగాని ఈ పలె టూళ్ళో, లంకంత కొంపలో వంటరిగా ఉంచుతారనుకోలేదు. పదిమంది పిల్లల మధ్య దాన్ని"

"మనింట్లో కూడా ఆ ఏర్పాట్లు చేసుకోవచ్చు రాణిగారూ, లేకపోతే."

"సర్లెండి. అదొక్కటే తక్కువ. మీరుద్యోగం అయినా చేయండి. నాకు ఆడతోడైనా ఏర్పాటు చేయండి. ఈ రెండూ కాకపోతే బండి కట్టించండి. మా పుట్టింటికిపోతాను"

ఆమె మాట పూర్తికాకుండానే "రంగడూ అమ్మాయిగారికి పెద్ద ఎద్దులబండి. లోపల పరుపులు రెండుమూడువేసి కట్టు" అని కేకేశాడు కృష్ణమూర్తి.

"ఎప్పుడు నే వెడతానా అని యావ అమ్మాయి గారికి. నేను చస్తే వెళ్ళను. ఏమను కున్నారో. మీకన్న మొండిదాన్ని!"

"ఏరా రంగడూ, కడుతున్నావా—రోడ్డుదాకా

వెళ్ళాలి. సినిమాకివెళ్ళి హాయిగా ఇంటికి వచ్చేస్తాం. వచ్చేదాకా అక్కడే ఉండు" అని జయలక్ష్మి వంక చూశాడు...

"సంతోషించాం లెండి" అంది చిరుకోపంతో. అది చూసి సంతోషించాడు...

ఒకపూట గడప దాటి బయటికి వెళ్ళకుండా ఇంట్లోనే కూర్చుని ఆలోచించాడు కృష్ణమూర్తి. శెలవులు సరఫరా చేయలేక విసిగిపోయిన జయలక్ష్మి ఆ మాటే చెప్పేసింది.

"ఏమిటి పెద్ద నోక్కరటిను లాగా రోజు పెడతారు? పోతపోతే బాగానే ఉందిగాని మధ్య నా కళ్లు పీక్కోస్తున్నాయి బాబూ తరగలేక" అని,

"రైలో, గొప్ప అయిపోయా వచ్చేసిం దమ్మడూ. కార్యార్థినయి వెళ్ళిపోతున్నాను నా మూడ్ చెడగొట్టకు" అని రివ్వున సంధించి వదిలిన బాణంలా బయటికి దూసుకుపోయాడు.

"ఏమిటే జయమ్మ. పొద్దున్నుంచీ అలా వున్నాడు అబ్బాయి?" అనడిగింది మీనాక్షమ్మ గారు లోపలికి వస్తున్న కోడల్ని ఉద్దేశించి.

"ఆలోచన్లో ఉన్నారు అత్తయ్యా మీ అబ్బాయి. చూస్తున్నారుగా పొద్దుట్నుంచీ ఒక మరచెంబుడు కాఫీ కాచి ఉంటాను"

"వాడంటే నీకు కొత్తిగా వేళాకోళంగా ఉందే! పిచ్చి సన్నాసి నన్ను వదిలి ఒక్కరోజు వుండలేడు. అటువంటిది వారం రోజులు అమ్మ కనబడదంటే బెంబేలు పడిపోడుటే మరి ఆ దిగులుతో పెదవ కాపీ తాగుతున్నాడు. ఇదుగో ఈ వారం రోజుల్లో వాడిని అశ్రద్ధ చేయకు!"

నవ్వేసింది జయలక్ష్మి.

"నవ్వుతావే, నవ్వవూ మరి! ఆ చెంబుడు పాల్లూ పోసుకుని పిల్లాడని ఎత్తుకున్నానాడు తల్లి ప్రేమంటే ఏమిటో నీకు తెలిసొస్తుంది... ఇంకెంతలే ఒక్క అయిదు నెలలు"

"ఎంతయినా మీ అంతా" అంది సిగ్గుపడుతూనే జయలక్ష్మి.

"వాడుట్టి అమాయకుడే. అందుకని..."

"అవును" అనుకుంది జయలక్ష్మి కూడా...

•

"రేపు మనింట్లో భోజనాలు ఏర్పాటు చేయిదాము"

"ఎవరెవరికిట?"

"ఎవ్వా. నేనూ...."

"నేనూ, మీరూ!"

"ఏడిశేవులేగాని - మనిద్దరం, మా బసవరాజు మరియు మీ సూర్యకుమారి"

ఆశ్చర్యపోయింది జయలక్ష్మి.

"ఎందుకుట? మనింట్లో ఏదయినా ప్రత్యేక సందర్భం ఉండా లేక వాళ్ళిద్దరికి బదిలీ అయిపోయిందా?"

"పాపం లోగడ కొంచెం తెలివితేట ఉండేవోయ్ నీకు. కాని నామరాను ప్ప...పాపం..."

"ఇదుగో నా మీదెవరికీ సానుభూతి ఉంక

# ఆడ తోడు

నవసరంలేదు. ఈ పల్లెటూళ్లో ఉండేందుకు ఈ మాత్రం తెలివితేటలుంటే చాలు చెబితే చెప్పండి లేకపోతే మానేయండి."

జయలక్ష్మి కోపం వస్తే కృష్ణమూర్తికి మహా సరదా అందుకనే అలిగిన వేళల చూడాలి... అంటూ కూనిరాగం అలాపించి ఆ పైనది రాక లలలా అని కానేపసి, తరువాత మళ్ళీరాక ఏమందామా అని సతమతమవుతున్న ధర్మపత్ని చూసి జయలక్ష్మికి నవ్వొచ్చింది. కాని పైకి నవ్వకుంటే మునిపంటితో పెదవిని నొక్కిపట్టి నియంతలా చూస్తున్న భార్యని చూచిన కృష్ణమూర్తి తనంత అదృష్టవంతుడు మరొకడు లేడని తీర్మానించుకున్నాడు ఆ హుషారులోనే "చూడు జయా, నువ్వెళ్ళి బుద్ధిమంతురాలిలా మీ సూర్యకుమారిని రేపు భోజనానికి పిలవాలి" అన్నాడు.

"అవునండి-ఎందుకని అవిడ అడుగుతే?"

"మా వివాహవార్షికోత్సవం అనెయ్ సీరియస్‌గా. లేకపోతే నాకు సూడిది లిస్తున్నారను"

"బాగానే ఉంది. మీకు సూడిదలిస్తున్నారంటే ఆ అమ్మాయి నమ్మద్దూ? అయినా అదేం సరదా మీకు?" అంది నవ్వునాపుకుంటూ

"సీరియస్‌గా మాట్లాడుతుంటే జోకులు వేయకూడదు జయా. అవతల జీవితాలతో చెలగాట."

జయలక్ష్మి కూడా బుద్ధిమంతురాలిలా, శౌనకాది మహామునిలా ముఖం పెట్టి "మరి కథ క్రమం చెప్పరాదే ఈ నాటకంలో నా పాత్ర నాకు తెలియద్దూ" అంది.

"ఏ రోజు "స్క్రిప్టు" ఆరోజే చెబుతుంటాను. అమ్మ వారంరోజులు మనకి స్వాతంత్ర్యం ఇచ్చేసింది కదా! ఈ వారం అయ్యే లోపల మంగళం మహత్ అయిపోవాలి... కమాన్ గెటప్ షూట్... సూర్యకుమారిని పిలుచుట!"...

"సరదాగా "హాపీ గెట్టు గెదర్" అన్నమాట. ఇవాళ మా అవిడ పుట్టినరోజు" అన్నాడు. కృష్ణమూర్తి అతిథులిద్దరూ వచ్చాక.

"పెళ్ళి వార్షికోత్సవం అన్నారే అవిడ!" అంది సూర్యకుమారి.

"ఐ మీన్ అదేఅదే! దాని తరుపున మీరూ నా తరపున ఈయన-మిస్టర్ బసవరాజు వెటర్నరీ డాక్టరుగా కొత్తగా వచ్చారు. ఈవిడ మిస్ సూర్యకుమారి, ఇక్కడి స్కూల్లో పని చేస్తున్నారు."

పరిచయాలవంగానే "చాలా ఆనందం అండి కలుసుకున్నందుకు" అని వారిద్దరూ నమస్కారాలు పెట్టుకునేందుకు వీలుగా వారి మధ్యనుంచి ఇవతలికి వచ్చారు కృష్ణమూర్తి.

అయితే వాళ్ళుమాత్రం చూడగానే మాట్లాడకుండా కానేపు తలలు వంచుకుని మళ్ళీ ఒకసారి చూసుకుని తరువాత కూడబలుక్కున్నట్లు టేబుల్ వస్తువుని ఏరుకుని దాన్నే తదేకంగా చూస్తుండి పోయారు.

కృష్ణమూర్తి దిగాలు పడిపోయాడు. అయితే అంతలోనే "పాపం సిగ్గు కాబోలు" అని సరిపెట్టుకుని "రండి రండి. భోజనాల ప్రోగ్రామ్మెంటు కానిద్దాం జయమ్మా, వడిస్తావుటోయ్" అని కేకేశాడు.

"అందరం నిఖార్సయిన తెలుగువాళ్ళం కనుక పచ్చిమిరపకాయ బజ్జీలు వేయించాను. అవిడకో నాలుగు వేయవే జయా, ఇటు బసవరాజు గారికి నో, నో నన్ను నువ్వు బలవంతం చేయనక్కరలేదు మిగిలిన వన్నీ మనవే.... ఏమిటి వీళ్ళిద్దరూ తినరేం! ఇష్టం లేదా మీకు?"

"ఇష్టమే కానండి ఈ రోజు తినబుద్ధి కావడంలేదు" అన్నాడు బసవరాజు

"మీరండీ-ఐ మీన్ నువ్వా విడ్ని అడుగు జయా" నవ్వేసింది జయలక్ష్మి.

"మీ సంగతి చూడుకుందురూ!"

"అదేమిటి ఆడ్ని..."

"సరే, మీరే అడిగి వడించండి."

జయలక్ష్మి వరస కొత్తిగా నచ్చలేదు కృష్ణమూర్తికి. ఆ విషయాన్ని కళ్ళ ద్వారా టూకీగా తెలియచేద్దామని ప్రయత్నించిన కొద్దీ అవిడ పేలిపోయి నవ్వుతుంటే అతనికి వల్లమాలిన కోపం వచ్చింది.

అయినా ప్రస్తుతం సమయం కాదని గ్రహించిన వాడవడం వలన "ఔనండీ బసవరాజుగారూ. ఎలా ఉంది మీకు ఉద్యోగం? అందరూ మీతో సహకరిస్తున్నారా? కృత్రిమ ఎరు..."

అతని మాట పూర్తి కాకుండానే "బాగానే ఉందండి" అన్నాడతను క్లుప్తంగా.

"చాలా మంచి విషయాలు చెప్పారండి. మీరింకా ఏ ఏ జాతుల పశువుల..."

అంతవరకు నవ్వు ఆపుకుంటున్నదల్లా ఫక్కున నవ్వేసింది జయలక్ష్మి.

కృష్ణమూర్తికి ఓర్పు నశించిపోయింది. తాడో పేడో తేల్చుకోవాలని "ఎస్ మాడమ్. ఏమిటి మీ ఉద్దేశ్యం? ఊరికే అలా నవ్వుతే పిచ్చివాళ్ళంటారు" అన్నాడు.

"రేడియో వాళ్ళ ప్రశ్నల్లా మీరడుగుతుంటే నవ్వక ఏం చేయమంటారేం మరి?"

తరువాత కార్యక్రమం ఎలానడపాలో ఆలోచించే లోపలనే తానుతప్ప మిగిలిన ముగ్గురూ చేతులు కడుక్కోవడం చూసి లేవక తప్పలేదు కృష్ణమూర్తికి.

వక్కపలుకులు వేసుకున్నాక వెడతానండి అంటున్న బసవరాజుని బలవంతాన ఆపి "కాసేపు కారమ్స్ ఆడదాం. జయా! అవిడ్నికూడా ఆపు. మనిద్దరం ఒకపార్టీ, వాళ్ళిద్దరూ ఒకపార్టీ. మీరు కాదనకూడదు" అన్నాడు హడావుడిగా.

వాళ్ళు కాదనేపాటి ఓపిక లేక ఊరుకున్నారు

ఆట సాగుతుంటే ప్రస్తావన మాష్టర్లవైపు తిప్పాడు కృష్ణమూర్తి. "కాలేజీ లెక్చరర్ల స్థితి గతులు బాగుపడ్డాయి. ఇక బాగుపడవలసింది బడిపంతుళ్ళు. అందులోనూ ముఖ్యంగా ఈ చిన్న స్కూలు మాష్టర్లు..."

తన సంభాషణ ప్రభావం శ్రోతలమీద ఎలా పనిచేస్తోందో చూద్దామని చుట్టూచూశాడు కృష్ణ మూర్తి. ఒక్క జయలక్ష్మి మాత్రం నవ్వేకళ్ళతో అతనివంక చూస్తోంది నవ్వుని బలవంతాన ఆపుకుంటూ.

సూర్యకుమారి, బసవరాజు తలలు వంచుకుని కూర్చుని ఉన్నారు.

ఇక అతనికి మాట్లాడబుద్ధి కాలేదు. అయినా మొండిగా "అమెరికా... ఏది అమెరికా..." అంటూ మొదలెట్టబోయాడు.

"ఇక్కడెక్కడ ఉందండి అమెరికా చాలా దూరం" అంది జయలక్ష్మి మధ్యలోనే.

"జయలక్ష్మి. ఒక్కసారి ఇలారా. వాళ్ళిద్దరూ సింగిల్స్ ఆడతారులే!" అంటూ రెక్క పుచ్చుకుని లోపల గదిలోకి లాక్కుని వెళ్ళాడామెని.

"ఏమిటి నీ ఉద్దేశ్యం? నాతో సహకరించక పోగా నా ప్రయత్నాలన్నీ భగ్నం చేస్తావేం? వాళ్ళిద్దరూ పరేసరి వంతాపసభలో మాట్లాడబోయేవాళ్ళలా ముఖాలు వాళ్ళాను. ఛస్"

"మీకు విషయం తెలియదు"

"నీకు తెలుసులే మహా!

"అవును. అందుకనే మీ అవస్థ చూసి నవ్వుతున్నాను."

"వంటకూడా మానేసి, టీ తాగి తెల్లవార్లూ నవ్వుతూ కూర్చో!"

"వాళ్ళిద్దరి మధ్యా ఇదివరలో పెళ్ళిచూపులయాయి"

"వ్వాట్?"

"పెళ్ళిచూపులు. అంటే ఆ పశువుల డాక్టరుగారు ఈ బడి పంతులమ్మగారిని వచ్చి చూశారట లోగడ!"

"మరి చెప్పావుకావు శ్రీమతీ?"

"మీ హడావుడిలో ఎవ్వరికీ అవకాశం ఇవ్వందే తమరు"

"మరిఅప్పు డేమయిందిట?"

"అప్పట్లో ఈ అమ్మాయి ఊహల్లోంచి ఇంకా లోకంలోకి వచ్చిపడలేదు. అంటే చదువుకుంటోందన్నమాట. అందుకని "ఛస్. పశువుల డాక్టరేమిటి?" అనుకుందట... అందుకే ఈ ఎడముఖం పెడముఖమూను."

"బాగానే వుంది! మరి ఇప్పుడు?"

"ఇప్పుడు ఇష్టమా అని నేను సూటిగా అడగ లేదు. కాని అయిష్టం మాత్రం లేదనుకుంటున్నాను."

"రైటో. మరి మా వీరుడి అభిప్రాయం పేక రిస్తాను. నువ్వు కూడా అమ్మాయిని కదుపు. ఇప్పుడు మనది సహకార ఉద్యమం"

"ఎలాగయినా కొంచెం ఇబ్బంది లోనే పడింది కథ"

"నువ్వు నా వెనక ఉండు జయా. అమ్మ వచ్చేసరికి వీళ్ళ విద్దరినీ కట్టకట్టి ఆవిడ కాళ్ళ మీద పడేసి, "పుత్రపౌత్రాభి వృద్ధిరస్తు" అని ఆవిడ దీవించేట్టు చేయనూ! ... విసదభీషణ శంఖము దేవదత్తమే"

* * *

"ఆసుపత్రి కిచ్చిన మీ బిల్డింగులో దయ్యాలున్నాయిట కదండీ!" అనడిగాడు బసవరాజు ఒకరోజు.

చిద్విలాసంగా నవ్వాడు కృష్ణమూర్తి అవునన్నట్టుగా.

"మరి నాకిదివరలో చెప్పలేదేం ఎవ్వరూ?

"ఝడుసుకుంటారని! ఇప్పుడు మాత్రం మీకిది చెప్పిందెవరు?

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
వెలువడుచున్న శుభసమయమున
మా శుభాకాంక్షలు
వీరమాచనేని వెంకటేశ్వరరావు & కో.
హార్డువేర్ & పెయింట్సు మర్చంట్సు
బిసెంటు రోడ్డు, గవర్నరుపేట - విజయవాడ-2.
TEL. 'GLASS' Phone : 3588




Phone 3599 & 5666. Grams: PRINTERS.

నేషనల్
లిథో ప్రింటింగ్
ఫొటో ఆఫ్‌సెట్ ప్రింటర్స్
గాంధీనగరం విజయవాడ-3.

పోస్టర్లు
క్యాలండర్లు
లేబుల్స్
షోకార్డులు
మొదలగునవి
ప్రింటుచేయుట
వార్నిషింగు చేయుట,
సకాలంలో సప్లై చేయుట
మా ప్రత్యేకత.

# ఆడతోడు

"నిన్నరాత్రి పడుకుంటే గలగల శబ్దాలు వినబడ్డాయి. చెప్పొద్దూ. భయంవేసింది. ఉదయం పాలేరు వెంకటేశ్వర్లుని నిలదీసి అడిగాను. "ఏమిటిరా ఆ చప్పుళ్ళు" అని. చెప్పాడు దయ్యాలున్నట్టు అనుమానం సార్ అని".

"ఔనుసార్ ఒట్టిదయ్యాలేంఖర్మ. ఆడదయ్యం. అందులోనూ లంబాడీదయ్యం అంటారు అంతా. రాత్రులు పడుకోవడం. ముఖ్యంగా వంటరి మగాళ్ళు పడుకోవడం మంచిదికాదు... ఆసుపత్రికి కాబట్టి పగలే కదా అని ఖాళీగా ఉంటే ఇచ్చాం. కాని అందులోనే మీరు మకాం పెట్టేసరికి మీకు చెప్పాలో, మానాలో తెలియలేదు నాకు."

"మరిప్పుడు నన్నేం చేయమంటారండీ. నాకొంచెం దయ్యాలన్నా. దేముళ్ళన్నా నమ్మకం జాస్తి".

"నేనూ అ పాయింటే ఆలోచిస్తున్నాను. నాకూ గట్టినమ్మకం. దృష్టాంతం అగపడుతుంటే కాదని ఎలా అనగలం చెప్పండి సార్".

"పోనీ ఇంకో ఇల్లు తీసుకుందామన్నా దొరకదు కదండి ఈ ఊళ్ళో".

"లాభం లేదు" అన్నాడు కృష్ణమూర్తి లాభం లేదన్నట్టుగానే ముఖం పెట్టి

ఇంక ప్రయోజనం లేదని "కృష్ణమూర్తిగారూ. మీరు ఉంటున్న ఇంట్లోనే వరండాలో కాస్త స్థలం ఇప్పించండి. అలాగే ఉంటాను. ధైర్యంగా ఉంటుంది" అన్నాడు బసవరాజు.

"ఇదికూడా లాభం లేదు గురువుగారూ. మా అమ్మ ఒప్పుకోదు. ఇస్తే సంసారులకివ్వమంది. బ్రహ్మచారులకి మాత్రం వీల్లేదంది."

తల వంచుకున్నాడు బసవరాజు.

నవ్వుకున్నాడు కృష్ణమూర్తి

అంతకు కొద్దిసేపు తరువాత సూర్యకుమారి వచ్చింది జయలక్ష్మి దగ్గరికి.

వస్తూనే "చూడండి వదినగారూ. నా పని నే చేసుకుపోతూ. నా బతుకు నేను బతుకుతుంటే నన్నల్లరి చేయాలని ఎలా ప్రయత్నిస్తున్నారో?" అంది.

ఆమె కంఠంలోని జీరవిని జాలిపడి ఆమె వంకచూసింది జయలక్ష్మి. ఏడ్చినదానికి గుర్తుగా ఆమెకళ్ళు. ముక్కు ఎర్రబడి వున్నాయి.

"ఏమయింది?"

"చూడండి ఈ ఉత్తరం - నేనువ్న ఇంటి కిటికీలో పెట్టిపోయారెవరో" అందించింది.

చదివింది జయలక్ష్మి—

"నే చెప్పిన విషయం ఏం చేశావు? నా ప్రేమను సామాన్యంగా అంచనా వేయకు. దెబ్బతినిపోతావు. తలచానంటే అది జరిగి తీరాలిసిందే" అని వుంది.

"అవునూ. ఇది ఎవరు రాశారంటారు?"

"నాకేం తెలుసండీ! చూసే సరికి గుండె ఝల్లు

మంది. జీవితంలో మాట అనిపించుకుని ఎరగను" అని ఒక్కసారి కళ్ళు అద్దుకుని "అన్నయ్య గారితో చెప్పి అదేదో కనుక్కుని కొంచెం చివాట్లు వేయమనండి" అంది.

"ఎవరినని వేస్తారు? అయినా చెబుతాలెండి.. చూడండి. ఆడది ఒంటరిగా ఉండడం- అందులోనూ పల్లెటూళ్ళలో ఉద్యోగం చేసుకుంటూ ఉండడం — అందరికి ఎంత చులకనయి పోతుందో? ప్చ్. మనం ఎంత చదువుకున్నా మగాడి నీడనే మనకి రక్షణ"

మరోసారి కళ్ళద్దుకుంది సూర్యకుమారి.

ఆ మర్నాడు సాయంత్రం చీకటి పడుతున్న వేళలో -

"ఇలా నన్ను రమ్మని చీటి రాయటంలో - అందునా మరు పేరు పెట్టుకు రాయడంలో మీ ఉద్దేశ్యమేమిటి? అని అడిగింది సూర్య కుమారి.

"నేనా...మీకా...రాయడమా?" ఆశ్చర్య పోయాడు బసవరాజు

"అలా వర్లాంగు కొత్తమాట చొప్పున చెప్పి నంత మాత్రాన తప్పించుకోలేరు. అసలు జయ లక్ష్మిగారు నన్ను ఈ చీకటి పడుతున్న వేళలో ఇంటి వెనక భాగంలోకి రమ్మని. కాసేపు మాటాడాలని రాసిందంటేనే ఆశ్చర్యపోయాను- ఇంట్లోనే మాట్లాడొచ్చుకదా పెరటోకి రమ్మం టుందేమిటి పైగా చీకట్లో నని - దీని వెనక ఇంత కథ ఉందని తెలుసుకోలేక పోయాను. ఆవిడ పేరు పెట్టుకుని ఇలా రాయడం ఎందుకు? నేనంటే ఎందుకు మీకింత కచ్చి? నేనల్లరి పడితే మీకేం వస్తుంది?" ఈ ఆఖరిమాట అంటుంటె ఆమె గొంతు వణికింది.

"చూడండి... నా మాట వింటారా?... నేను మీకు చీటి రాయలేదు. ఆ మాట వస్తే మీరంటే. నన్ను ఇదే వేళకి ఇక్కడికి రమ్మని చీటి రాసి పంపింది మీరంటాను. కావాలంటే ఇదుగో:"

అతని మాటకి ఆమె ఆశ్చర్యపడింది. నిజమో అబద్ధమో తెల్సుకోలేని సందిగ్ధంలో పడింది.

అంతలో —

గణ గణ మని గంటల మ్రోగించుకుంటూ. బుసలు కొట్టుకుంటూ ఎడ్లు తమ మీదికి వస్తుం టం ఇద్దరూ ఒకేసారి చూశారు.

కెవ్వు మను చిన్న కేక వేసింది సూర్యకుమారి.

తరతరాలుగా స్త్రీకి అండగా నిలబడే పురుష జాతి పౌరుషం ప్రస్తుత పన్నివేశంలో భయాన్ని దూరం చేసింది బసవరాజులో.

"రక్షించండి" అన్నట్టుగా అతన్ని పెన వేసుకుపోయింది సూర్యకుమారి.

"మీకేం భయంలేదు. నా కంఠంలో ప్రాణం వుండగా నిన్నెవరూ ఏమీ చేయలేరు...నువ్వు నా దానివి" అన్నాడు ఆవేశంగా బసవరాజు

పని చేసి వున్న ఎడ్లు దాణాకి ఎదురు చూస్తుం టాయి. వాటికీ, వాటి ఆహారానికి మధ్య వున్న వస్తువులని అవి పట్టించుకోవు. అందుకనే అవి వాటి గమ్యాన్ని చేరుకునే లోపున ఎవరయినా వాటి హస్తవుడికి అంగారు పడినా అది వాటి తప్పుకాదు.

గండం గడిచిపోయినందుకు. తృప్తిగా నిట్టూ ర్చాడు బసవరాజు. అయితే అతని చేతులు మాత్రం ఆమెని చుట్టే ఉన్నాయి.

"తెలియక అప్పట్లో మిమ్మల్ని కాదన్నాను" అంది సిగ్గుగా.

"ఇప్పుడు పెళ్ళివద్దని తెలివి తక్కువగా నేనూ అన్నాను మా ఇంట్లో, అందుకనే మనం అప్పట్లో విడిపోయాం. కాని ఇక నుంచి మన్ని ఏ శక్తి విడదీయ లేదు. నువ్వు "ఊ" అంటే" అన్నాడతను.

"మీ ఇష్టం"

"శబాష్, బయటికిరా జయలక్ష్మి. పని పూర్తయిపోయింది. ఇప్పుడు మనం తయారు చేసిండ ఏకాక పన్నివేశం" అంటూ హడా వుడిగా వస్తున్న కృష్ణమూర్తిని చూసి గభాలున వెడంగా జరిగి నిలబడ్డారు.

"మిమ్మల్ని అభినందిస్తున్నాను బసవరాజు గారు. జయా ఆవిడకి కూడా "డిటో" చెప్పు."

జరిగిందేమిటో తెలియక తెల్లబోతున్న వారిద్దరినీ చూసి జాలిపడి అసలు విషయం చెప్పింది జయలక్ష్మి.

"మీ ఇద్దరికీ ఉత్తరాలు రాసింది మేమిద్దరం. తరువాత సమయం చూసి మిమ్మల్ని భయపెట్టేం దుకని ఎడ్లని దాణాకి వదిలించారు మా యువ రాజుగారు. మధ్యాహ్నం నుంచి తిండిలేక ఎండ గట్టారేమో మంచి ఆంగారుగా వచ్చేసి మిమ్మల్ని కలిపేశాయి".

"అయితే దయ్యాలు?"

"ఇదుగో ఈవెధవే మీపాలిటి ఆడదయ్యం. ఇటు రారా వెంకటేశ్వర్లూ పాత్రల పరిచయం చేస్తున్నాను. వీడు మాకు పాలేరు. నాకు శిష్యుడు. సూర్యకుమారి గారికి ఉత్తరం రాసి వాళ్ళింట్లో పడేయించింది మా ఆవిడ... అయ్యా అదండీ విషయం.

జయా. నీకు అడతోడు, నాకు చీట్లపేక తోడు-రెండూ ఒక్క దెబ్బలో దొరికాయి. చూశావా? ఈ "మాస్టర్ బ్రెయిన్"కి జోహార్లర్పించు మరి"

ఆమె కండ్లలో తనంటేగల అభిమానం చూసి ధాటి అయిదారంగుళాలు పెంచాడు పగ ర్వంగా ఆ యువరాజుగారు.

కొంతకాలం గడిచాక జయలక్ష్మి భర్తకి మళ్ళీ ఫిర్యాదు చేసింది—

"ఇదుగో ఏమండోయ్-ఈ సారి మీ వృత్తు దికి ఆడుకుందుకు తోడు కావాలిట" అని.

"బసవరాజా. విన్నావటయ్యా - ఆడపిల్లయితే మీకే మంచిది" అన్నాడు కృష్ణమూర్తి నవ్వుతూ.


# పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్రకు హిందూస్థాన్ జెటార్ ట్రాక్టరు మరియు వ్యవసాయపు పనిముట్లు. హిందూస్థాన్ (జెటార్) 35 హెచ్. పి. ట్రాక్టరు ధర రూ. 15,650-00. హిందూస్థాన్ జెటార్) 50 హెచ్. పి. ట్రాక్టరు ధర రూ. 20 287-50 పన్నులు అదనం. రెడీ స్టాకులనుండి సరఫరా చేయబడును. కృష్ణా, గుంటూరు జిల్లాలకు రాయల్ ఎన్‌ఫీల్డు మోటారు సైకిళ్ళు మరియు స్కూటర్లకు: కృష్ణా, గుంటూరు, నెల్లూరు, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలకు. ఆల్విన్ రిఫ్రిజిరేటర్లు మరియు స్టీలు ఫర్నిచరుకు: కృష్ణా, గుంటూరు, నెల్లూరు తూర్పు మరియు పశ్చిమ గోదావరి, విశాఖపట్నం మరియు శ్రీకాకుళం జిల్లాలకు. *"ACCAIRE"* ఎయిర్ కండిషన్డ్ మరియు *"ACCOOLER"* వాటర్ కూలర్సుకు

గ్రామ్స్: *"TRACTORS"* పి.బి. నెం: 349, బందరు రోడ్డు, లబ్బీపేట — విజయవాడ - 2. ఫోన్స్: 3498 & 4060

బ్రాంచీలు గవర్నరుపేట-విజయవాడ-గుంటూరు-నెల్లూరు-కాకినాడ మరియు విశాఖపట్నం.